సాక్షి
డా. బి ఆర్ అంబేడ్కర్ కోనసీమ
శనివారం । 25 । ఫిబ్రవరి । 2023



సత్యదేవునికి వెండి సామగ్రి సమర్పణ

అన్నవరం: సత్యదేవునికి పి.శ్రీనివాస్ దంపతులు (హైదరాబాద్) శుక్రవారం రూ.2 లక్షల విలువైన 1.50 కిలోల వెండితో పళ్లెం, నాలుగు కప్పల పంచపాత్ర, చెంబు, రూ.2 లక్షల విరాళం సమర్పించారు.



శ్రీవారికి వెండి కిరీటం

ద్వారకా తిరుమల: చినవెంకన్నకు కె.శ్రీనివాసవర్మ (హైదరాబాద్) 1.370 కేజీల వెండితో తయారు చేయించిన కిరీటాన్ని శుక్రవారం సమర్పించారు. దీనిని ఏఈఓ మెట్టపల్లి దుర్గారావుకు అందజేశారు.

డెల్టాలకు నీరు విడుదల



ధవళేశ్వరం: కాటన్ బ్యారేజీ నుంచి గోదావరి డెల్టా కాలువలకు శుక్రవారం 6,895 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఇందులో తూర్పు డెల్టాకు 2,030, మధ్య డెల్టాకు 1,325, పశ్చిమ డెల్టాకు 3,540 క్యూసెక్కులు వదిలారు. బ్యారేజీ వద్ద నీటిమట్టం 8.20 అడుగులకు చేరింది.

న్యూస్‌రీల్

ఎమ్మెల్సీగా కుడుపూడి ఎన్నిక లాంఛనమే..



నామినేషన్ సమయంలో రిటర్నింగ్ అధికారి ఇలక్కియ ఎదుట ప్రమాణం చేస్తున్న కుడుపూడి (ఫైల్)

కాకినాడ: స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన కుడుపూడి సూర్యనారాయణరావు ఎన్నిక లాంఛనమే కానుంది. శుక్రవారం జరిగిన నామినేషన్ల పరిశీలనలో టీడీపీ తరఫున దరఖాస్తు చేసిన కడలి శ్రీదుర్గ, స్వతంత్ర అభ్యర్థులు ఇంత సంతోషం, అంబటి కోటేశ్వరరావుల నామినేషన్లను అధికారులు సాంకేతిక కారణాలతో తిరస్కరించారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా కుడుపూడి సూర్యనారాయణ రెండు నామినేషన్లు వేశారు. ఆయన నామినేషన్‌ను ఆమోదించారు. బరిలో ఆయన నామినేషన్ మాత్రమే మిగలడంతో ఆయన ఎమ్మెల్సీగా ఎన్నిక కావడం లాంఛనమే కానుంది. అయితే నిబంధనల ప్రకారం అధికారులు దీనిని ప్రకటించాల్సి ఉంటుంది.

ఘన స్వాగతం



సూర్యనారాయణరావుకు స్వాగతం పలుకుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

అమలాపురం టౌన్: నామినేషన్ల ఉప సంహరణ గడువు ముగియడంతో కుడుపూడి సూర్యనారాయణరావు నామినేషన్ ఒక్కటే ఉండడంతో ఎమ్మెల్సీగా ఆయన ఎన్నికల లాంఛనమైంది. దీంతో కాకినాడ కలెక్టరేట్ నుంచి శుక్రవారం సాయంత్రం అమలాపురం వచ్చిన ఆయనకు స్థానిక హైస్కూల్ సెంటరులో వైఎస్సార్ సీపీ నాయకులు స్వాగతం పలికారు. పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మట్టపర్తి నాగేంద్ర, సెంట్రల్ డెల్టా బోర్డు చైర్మన్ కుడుపూడి బాబు, పార్టీ పట్టణ అధ్యక్షుడు సంసాని బులినాని, పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు కుడుపూడి త్రినాథ్, పార్టీ నాయకుడు యనమదల కరుణాకర్, చప్పిడి శోభన్‌బాబు, బార్ అసోసియేషన్ కార్యదర్శి సంసాని అనిల్ తదితరులు కుడుపూడికి స్వాగతం పలికి అభినందించారు. కుడుపూడి ఎన్నికను ఆదివారం అధికారికంగా ప్రకటించనున్న దృష్ట్యా ఆ రోజు ఆయనకు కాకినాడ నుంచి భారీ స్వాగత ఏర్పాట్లు చేస్తున్నట్లు పట్టణ పార్టీ అధ్యక్షుడు బులినాని తెలిపారు.

మామిడికుదురు మీదుగా గుడికి రావాలి

మామిడికుదురు: పాశర్లపూడి–అప్పనపల్లి గ్రామాల పరిధిలో మూడు కిలోమీటర్ల మేర సిమెంట్ కాంక్రీట్ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్న దృష్ట్యా మామిడికుదురు మీదుగా భక్తులు శ్రీబాల బాలాజీ స్వామి ఆలయానికి రావాలని ఆలయ ఈఓ ఎంకేటీ నాగ వరప్రసాద్, ధర్మకర్తల మండలి చైర్మన్ చిట్టూరి రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. సీసీ రోడ్డు నిర్మాణం జరుగుతున్న దృష్ట్యా అప్పనపల్లి పెట్రోల్ బంక్ నుంచి పాశర్లపూడి కొండాలమ్మచింత సెంటర్ వరకు ఉన్న రోడ్డుపై రాకపోకలను పూర్తిగా నిలిపివేశారన్నారు. ఈ మార్గంలో రాకపోకలు నిలిపివేసిన కారణంగా భక్తులు దీన్ని గమనించి మామిడికుదురు నుంచి ఉచ్చులవారిపేట మీదుగా అప్పనపల్లిలోని శ్రీబాలబాలాజీ స్వామివారి ఆలయానికి రావాలన్నారు. టూ వీలర్స్ త్రీ వీలర్స్, ఆటోలపై వెళ్లే భక్తులకు ఏ విధమైన ఇబ్బందీ లేదన్నారు.

బైజూస్ పాఠ్యాంశాల బోధనపై డీఈవో ఆరా



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న డీఈవో కమలకుమారి

అమలాపురం రూరల్: బైజూస్ ట్యాబ్‌ల పాఠ్యాంశాల బోధన ఎలా ఉంది అంటూ పేరూరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థులను డీఈవో కమలకుమారి ప్రశ్నించారు. పాఠశాలను శుక్రవారం ఆమె తనిఖీ చేశారు. బైజూస్ ట్యాబ్‌ను 900 నిమిషాలు ఉపయోగించిన విద్యార్థిని లలితను అభినందించారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాల కోసం ప్రణాళికలకు అనుగుణంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకుల పనితీరును పరిశీలించారు.



అక్షర విషంపై జనాగ్రహం

- రెండో రోజూ ఈనాడు ప్రతుల దహనాలు
- తప్పుడు రాతలపై కదం తొక్కిన ప్రజలు
- రామోజీరావు తీరుపై మండిపాటు

సాక్షి ప్రతినిధి, కాకినాడ: అనునిత్యం ప్రజాసంక్షేమాన్ని కాంక్షిస్తూ.. రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వంపై.. ప్రతి అక్షరంతోనూ విషం చిమ్ముతున్న ఈనాడు పత్రిక తీరుపై జనాగ్రహం రెండో రోజూ కొనసాగింది. తప్పుడు రాతలకు ఇకనైనా స్వస్తి చెప్పాలంటూ ప్రజలు ఎక్కడికక్కడ ఆ పత్రిక ప్రతులను శుక్రవారం కూడా దహనం చేశారు. 'రామోజీ డౌన్ డౌన్' అంటూ పెద్ద పెట్టున నినదిస్తూ నిరసన ప్రదర్శనలు, మానవహారాలు నిర్వహించారు. టీడీపీ నాయకుడు పట్టాభిని కొట్టారంటూ రెండేళ్ల కిందటి ఫొటోలు పెట్టి ప్రచురించిన 'ఈనాడు' కథనాలకు నిరసనగా ఆ పత్రిక ప్రతులను రోడ్లపై గుట్టలుగా పోసి నిప్పంటించారు.



తుని గొల్ల అప్పారావు సెంటర్‌లో..

పలు ప్రాంతాల్లో రామోజీరావు దిష్టిబొమ్మను ఊరేగించి, చెప్పులతో కొట్టి, కాళ్లతో తన్నుతూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనాడు తప్పుడు రాతలు సోషల్ మీడియాలో ప్రచారం కావడంతో లోపలి పేజీల్లో సవరణలు వేసుకోవాల్సిన దౌర్భాగ్యం ఎందుకు వచ్చిందో ఇప్పటికైనా గుర్తించాలని పలువురు ఎమ్మెల్యేలు నిప్పులు చెరిగారు.

▸▸ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం పోలీసు స్టేషన్ సెంటర్‌లో ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ ఆధ్వర్యాన అమలాపురం – కాకినాడ 216 జాతీయ రహదారిపై ఈనాడు ప్రతులను దహనం చేశారు. రామోజీ డౌన్ డౌన్ అంటూ నినదించారు. నగర పంచాయతీ చైర్‌పర్సన్ కమిడి ప్రవీణ్‌కుమార్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెన్మత్స చిట్టిరాజు తదితరులు పాల్గొన్నారు.

▸▸ పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ఆధ్వర్యాన ఈనాడు పత్రిక ప్రతులను అయినవిల్లి మండలం పోతుకుర్రులో దహనం చేశారు.

▸▸ కాకినాడ జిల్లా పిఠాపురం ఉప్పాడ సెంటర్‌లో ఎమ్మెల్యే పెండెం దొరబాబు పిలుపు మేరకు వైఎస్సార్ సీపీ నేతలు నిరసన ప్రదర్శన నిర్వహించి, ఈనాడు ప్రతులను దహనం చేశారు. గొల్లప్రోలు జెడ్పీటీసీ సభ్యుడు ఉలవకాయల లోవరాజు మాట్లాడుతూ, నిజాన్ని దాచిపెట్టి టీడీపీ నేతలకు వంత పాడుతూ, పత్రికా స్వేచ్ఛను దుర్వినియోగం చేస్తున్న ఈనాడు అధినేత రామోజీరావు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యుడు గండేపల్లి బాబీ తదితరులు పాల్గొన్నారు.

▸▸ పెద్దాపురం మున్సిపల్ సెంటర్‌లో కో ఆర్డినేటర్, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు ఆధ్వర్యాన నిరసన తెలిపారు. రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్‌పర్సన్ పెదపాటి అమ్మాజీ, మున్సిపల్ చైర్‌పర్సన్లు బొడ్డు తులసీ మంగతాయారు, గంగిరెడ్డి అరుణ, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు ఆవాల లక్ష్మి, కంటే వీరరాఘవరావు తదితరులు ఈనాడుకు, రామోజీరావుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈనాడు ప్రతులను దహనం చేశారు.

▸▸ తుని గొల్ల అప్పారావు సెంటర్‌లో మంత్రి దాడిశెట్టి రాజా పిలుపుతో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈనాడు ప్రతులను దహనం చేశారు.

▸▸ తొండంగి మండలం ఒంటిమామిడి గ్రామంలో కూడా ఈనాడు ప్రతులను దహనం చేసి, నిరసన తెలిపారు.

▸▸ కోటనందూరులో వైఎస్సార్ సీపీ నాయకులు నిరసన ప్రదర్శన, మానవహారం నిర్వహించి, ఈనాడు ప్రతులు దహనం చేశారు.

▸▸ గడచిన నాలుగేళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరాయంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేకే ఈనాడు అధినేత రామోజీరావు తప్పుడు కథనాలు ప్రచురిస్తున్నారని కాకినాడ ఎంపీ వంగా గీత మండిపడ్డారు. కిర్లంపూడి మండలం జగపతినగరంలో ప్రధాన రహదారిపై ఎంపీ గీత, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, వైఎస్సార్‌ సీపీ నాయకులు కలిసి ఈనాడు ప్రతులను దహనం చేశారు.

▸▸ కాకినాడ సిటీలో వైఎస్సార్ సీపీ కార్యాలయం నుంచి సూర్యారావుపేట ఘంటసాల విగ్రహం సెంటర్ వరకూ రామోజీరావు దిష్టిబొమ్మతో భారీ ర్యాలీ నిర్వహించి, నిరసన తెలిపారు. అనంతరం రామోజీరావు దిష్టిబొమ్మను కాళ్లతో తొక్కి, చెప్పులతో కొట్టి, దహనం చేశారు. ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, కాకినాడ నగరాభివృద్ధి సంస్థ (కౌడా) చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి కుమార్, పార్టీ నగర అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, మాజీ కార్పొరేటర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు కలిసి ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ద్వారంపూడి మాట్లాడుతూ, జర్నలిస్టు విలువలకు రామోజీరావు తిలోదకాలిచ్చి, ఇష్టానుసారం వార్తలను వక్రీకరించి రాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వంపై అబద్ధాలు, అభూత కల్పనలతో అనునిత్యం విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. చంద్రబాబును వెనకేసుకు వచ్చేందుకు పత్రికా విలువలను కాలరాస్తున్నారని అన్నారు.



కిర్లంపూడి మండలం జగపతినగరంలో ఈనాడు ప్రతులను దహనం చేస్తున్న ఎంపీ వంగా గీత, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు తదితరులు



కాకినాడలో రామోజీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఎమ్మెల్యే ద్వారంపూడి, కౌడా చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తికుమార్, మాజీ మేయర్ శివప్రసన్న తదితరులు



పెద్దాపురం మున్సిపల్ సెంటర్‌లో ఈనాడు ప్రతులను దహనం చేస్తున్న దొరబాబు తదితరులు



కోటనందూరులో ఈనాడు ప్రతులను దహనం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



ముమ్మిడివరంలో ఎమ్మెల్యే పొన్నాడ ఆధ్వర్యాన..



అయినవిల్లి మండలం పోతుకుర్రులో ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ఆధ్వర్యంలో..



జిల్లాలో అత్యధిక ఇంటి పన్ను వసూలయ్యే రావులపాలెం

పంచాయతీల వారీగా పన్ను డిమాండ్, వసూలు లక్ష్యం ఇలా..

నియోజకవర్గం	పంచాయతీలు	బకాయిలు	ఈ ఏడాది ఇంటి పన్ను	మొత్తం ఇంటి పన్ను	ఇప్పటి వరకు వసూలు	వసూలైన శాతం
అమలాపురం	60	75,14,547	5,01,46,054	5,76,60,601	3,76,94,697	65.37
పి.గన్నవరం	75	30,33,668	4,17,56,735	4,47,90,403	3,16,03,688	70.56
కొత్తపేట	57	1,04,99,130	6,17,25,844	7,22,14,974	4,57,60,834	63.37
రాజోలు	53	74,18,296	5,89,93,956	6,64,12,252	4,13,40,697	62.25
ముమ్మిడివరం	46	33,19,810	2,20,24,823	2,53,44,633	1,71,46,411	67.65
రామచంద్రపురం	51	59,18,772	2,52,46,547	3,11,16,547	2,01,46,033	64.64
మండపేట	43	1,62,23,262	5,85,16,160	7,47,39,422	5,68,66,708	76.09
మొత్తం	385	5,39,17,485	31,84,10,119	37,23,27,604	25,05,59,068	67.30

శతమతం

- వంద శాతం ఇంటి పన్ను వసూళ్లపై అధికారుల దృష్టి
- కోనసీమ జిల్లాలో 385 పంచాయతీలు
- మొత్తం డిమాండ్ రూ.37.23 కోట్లు
- ఇప్పటి వరకు వసూలు రూ.25.05 కోట్లు

సాక్షి అమలాపురం: గ్రామ పంచాయతీల్లో ఈ ఆర్థిక సంవత్సరం ఇంటి పన్ను వంద శాతం వసూలు చేసేందుకు జిల్లా పంచాయతీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. మార్చి నెలాఖరు సమీపిస్తుండడంతో జిల్లాలో ఇంటి పన్ను వసూళ్లను వేగవంతం చేశారు. జిల్లాలో ఏడు నియోజకవర్గాల పరిధిలోని 22 మండలాల్లో 385 గ్రామ పంచాయతీలున్నాయి.



అమలాపురం మండలం కామనగరువులోని జిల్లా పంచాయతీ కార్యాలయం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఉన్న సమయంలో కోనసీమలో ఇంటి పన్ను వసూలులో ముందంజలో ఉండేది. దీనిని దృష్టిలో పెట్టుకుని వందశాతం ఇంటి పన్ను వసూలు లక్ష్యాన్ని జిల్లా పంచాయతీ అధికారులు నిర్దేశించుకున్నారు. జిల్లాలో గతంలో రావాల్సిన ఇంటి పన్ను బకాయిలు రూ.5,39,17,485 కాగా, ఈ ఏడాది డిమాండ్ రూ.31,84,10,119. దీంతో మొత్తం వసూలు చేయాల్సింది రూ.37,23,27,604. ఇప్పటి వరకు రూ.25,05,59,068 వసూలు (67.30 శాతం) చేశారు. దీనిలో గత బకాయిలలో రూ.2,71,10,778, ఈ ఏడాది డిమాండ్‌లో రూ.22,34,48,290 చొప్పున వసూలు చేశారు. జిల్లాలో అత్యధిక డిమాండ్ ఉన్న మండలాల్లో రావులపాలెం మండలం రూ.2.96 కోట్లతో ముందంజలో ఉండగా, తరువాత స్థానాల్లో మండపేట రూ.2.94 కోట్లు, అమలాపురం 2.71 కోట్లతో ఉన్నాయి. ఇంటి పన్ను వసూళ్లలో వెనుకబడిన గ్రామాలపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు. పంచాయతీ కార్యదర్శులతో జూమ్ మీటింగ్‌లు ఏర్పాటు చేయడం, మండల స్థాయిలో పన్ను వసూళ్లలో వెనుకబడిన పంచాయతీలను అధికారులు సందర్శించడం వంటివి చేస్తున్నారు. తద్వారా ఇంటి పన్ను వసూళ్లలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

మార్చి 15 నాటికి వంద శాతం వసూలు



జిల్లాలో ఇంటి పన్ను వసూలు కోసం రోజూ జూమ్ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి రోజూ సాధిస్తున్న ప్రగతిని పరిశీలించి అవసరమైన సూచనలు, సలహాలు ఇస్తున్నాం. మార్చి 10 నుంచి 15వ తేదీలోగా వంద శాతం వసూలు లక్ష్యంగా పెట్టుకున్నాం.

– వి.కృష్ణకుమారి, జిల్లా పంచాయతీ అధికారి

వెల్‌కం సర్..









విజయవాడలోని రాజ్‌భవన్‌లో రాష్ట్ర నూతన గవర్నర్‌గా శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసిన జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు రాష్ట్ర మంత్రులు స్వాగతం పలికి, శుభాకాంక్షలు తెలిపారు. నూతన గవర్నర్‌ను కలిసిన మంత్రులు పినిపే విశ్వరూప్ (రవాణా శాఖ); తానేటి వనిత (హోం శాఖ); చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ (బీసీ సంక్షేమం, సమాచార, పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ); దాడిశెట్టి రాజా(రహదారులు, భవనాల శాఖ)లను చిత్రాల్లో చూడవచ్చు.

గొల్లపాలెం పోలీస్ స్టేషన్ నుంచి ముగ్గురు పరారు

- నిందితులందరూ మైనర్లే
- కోనసీమ, కాకినాడ జిల్లాల్లో పలు చోరీలతో సంబంధం?
- మూడు రోజులుగా స్టేషన్‌లో విచారిస్తున్న పోలీసులు

కాజులూరు: గొల్లపాలెం పోలీస్ స్టేషన్ నుంచి నిందితులైన ముగ్గురు బాలురు పరారయ్యారు. మండల గ్రామాలలో వరుస దొంగతనాలతోపాటు కోనసీమ, కాకినాడ జిల్లాల్లో పలు చోరీలలో ప్రధాన ముద్దాయిలుగా వారిని గుర్తించి మూడు రోజులుగా స్టేషన్‌లో ఉంచి విచారిస్తుండగా శుక్రవారం తెల్లవారుజామున పరారయ్యారు. స్టేషన్‌లో రాత్రి ఒక ఏఎస్సైతోపాటు ఐదుగురు సిబ్బంది విధుల్లో ఉన్నారు. విశ్వసనీయంగా తెలిసిన వివరాలిలా ఉన్నాయి. మండల గ్రామాలలో ఇటీవల వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. ఈ నెల ఏడవ తేదీన ఆర్యావటం కోళ్ళతూము సెంటర్‌లో మహిళా పోలీసు ఇంటితో పాటు గొల్లపాలెం పరిసర ప్రాంతాలలో మూడుచోట్ల దొంగలు చోరీకి పాల్పడ్డారు. ఈ నెల 20వ తేదీ ఆర్యావటం గ్రామ పంచాయతీ వద్ద ఒక మందుల షాపుతో పాటు అదే రోజు మరో రెండుచోట్ల దొంగలు చోరీకి పాల్పడ్డారు. క్లూస్ టీమ్, డాగ్‌స్క్వాడ్‌ల సహాయంతో ఆధారాలు సేకరించిన పోలీసులు ఈ నెల 21న మండలంలోని దుగ్గుదుర్రుకు చెందిన 15 సంవత్సరాల బాలుడిని అదుపులోకి తీసుకున్నారు. అతని ద్వారా కాకినాడ ద్వారకానగర్‌కు చెందిన 15 ఏళ్లు ఉన్న ఇద్దరు బాలురను అదుపులోకి తీసుకున్నారు. ద్రాక్షారామలోనూ, కాకినాడ పరిసర ప్రాంతాలలోనూ జరిగిన పలు దొంగతనాలలో వీరికి సంబంధం ఉన్నట్టు పోలీసులు విచారణలో గుర్తించారు. దీంతో మరిన్ని ఆధారాలు సేకరించి సొమ్ము రికవరీ చేసేందుకు స్టేషన్‌లోనే ఉంచి విచారిస్తుండగా శుక్రవారం తెల్లవారుజామున పరారు అయ్యారు. విషయం తెలుసుకున్న కాకినాడ రూరల్ సీఐ కె.శ్రీనివాస్ గొల్లపాలెం స్టేషన్‌కు చేరుకుని సిబ్బంది తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పరారీలో ఉన్న బాలుర కోసం పోలీసులు గాలిస్తున్నారు. దీనిపై సీఐ శ్రీనివాస్‌ను వివరణ కోరగా ఆ బాలురపై నేరం రుజువు కాలేదని, విచారిస్తున్న దశలో వారు పరారయ్యారని అన్నారు.

మహిళా ఉద్యోగిపై దాడి



ఆలమూరులో విచారణ జరుపుతున్న అధికారులు

ఆలమూరు: ఆలమూరుకు చెందిన మహిళా ఉద్యోగి జి.యమునపై దాడి జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం స్థానిక ఎస్సీపేటలో నివాసం ఉంటున్న యమునను పెళ్లి చేసుకుంటానంటూ కొంతకాలంగా అదే గ్రామానికి చెందిన తాళ్ల గోయల్ సుఖిరాజు వేధిస్తున్నాడు. ఆ ప్రతిపాదనను సున్నితంగా తిరస్కరించిన యమునపై కక్ష పెంచుకున్నాడు. దీంతో ఈ నెల 19వ తేదీ రాత్రి యమున నివాసముంటున్న ప్రాంతానికి వచ్చి దాడి చేశాడు. ఈ దాడిలో శరీరానికి, ముఖానికి తీవ్ర గాయాలు కావడంతో కుటుంబ సభ్యుల సహకారంతో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి అత్యవసర చికిత్స తీసుకుంది. అనంతరం గ్రామానికి వచ్చి ఆలమూరు పోలీసులకు, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసింది. ఈ ఘటనపై ప్రాథమిక విచారణ జరిపిన ఎస్సై శివప్రసాద్ తాను రూపొందించిన తుది నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు అందించారు. దీనిపై కలెక్టర్ హిమాన్షుశుక్లా సత్వరమే స్పందించి ఆర్డీఓ ఎం.ముక్కంటి, పీడీ జి.సత్యవేణి, సీడీపీఓ ఎ.గజలక్ష్మి, ఎస్సై ఎస్.శివప్రసాద్‌తో కూడిన బృందాన్ని పంపి శుక్రవారం పూర్తి స్థాయి విచారణ జరిపించారు. బాధితురాలి నుంచి వివరాలు సేకరించారు. గాయాల నుంచి పూర్తిగా కోలుకోకపోవడంతో స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో ఆమెకు చికిత్సను చేయిస్తున్నారు. బాధితురాలు ఆలమూరు మండలంలోని జొన్నాడ గ్రామ సచివాలయం-2లోని విలేజ్ క్లీనిక్‌లో సీహెచ్ఓగా పనిచేస్తుండగా, సుఖిరాజు ఆత్రేయపురం మండలంలోని వాడపల్లి గ్రామ సచివాలయంలో వెటర్నరీ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. ఎస్సై శివప్రసాద్ కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దాడి ఘటన దురదృష్టకరం: సీహెచ్ఓగా పనిచేస్తున్న యమునపై దాడి దురదృష్టకరమని పెదపళ్ల పీహెచ్‌సీ వైద్యాధికారి పి.భవానీశంకర్ వ్యాఖ్యానించారు. ఆలమూరులోని ఆమె నివాసంలో శుక్రవారం పరామర్శించి ఘటన పూర్వాపరాలను తెలుసుకున్నారు.


పదిండి ముందుకు

- టెన్త్ పరీక్షలకు ప్రణాళిక.. కార్యాచరణే కీలకం
- ఉత్తమ ఫలితాలు విద్యార్థుల చేతుల్లోనే
- ఇక మిగిలింది 40 రోజులే

రాయవరం: పదో తరగతి పబ్లిక్ పరీక్షలను మరో 40 రోజుల్లో (ఏప్రిల్ 3–18) విద్యార్థులు ఎదుర్కోనున్నారు. ప్రణాళికాబద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు సాధ్యమే. ఈ ఏడాది ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 1,205 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి 69,124 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఈ నేపథ్యంలో ఎలా సన్నద్ధం కావాలో సబ్జెక్టు నిపుణులు సూచిస్తున్నారు.

సమయం కీలకం

ఈ 40 రోజుల్లో రోజుకు ఏడు గంటల చొప్పున చదివితే పదిలో ఏడు సబ్జెక్టులకు 40 గంటల చొప్పున సరిపోతుంది. ప్రణాళిక సిద్ధం చేసుకుంటే సీ, డీ గ్రేడుల్లోని విద్యార్థులు ఉత్తీర్ణత..ఏ, బీ గ్రేడుల్లోని వారు ఆశించిన మేరకు మార్కులు సాధించే అవకాశముంటుంది.



పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులు

ఆంగ్లంలో గ్రామర్ కీలకం



ఇంగ్లీష్ ప్రశ్నపత్రంలో మూడు సెక్షన్లలో 1–35 వరకు ప్రశ్నలుంటాయి. సెక్షన్-ఎలో మూడు పాసేజీలు పాఠ్యాంశం నుంచి 15 ప్రశ్నలు ఇస్తారు. వీటికి 30 మార్కులు వస్తాయి. పాఠ్య పుస్తకంపై అవగాహనతో 30 మార్కులు సులభంగా సాధించవచ్చు. సెక్షన్-బిలో 16వ ప్రశ్న నుంచి 32వ ప్రశ్న వరకు 17 ప్రశ్నలు 40 మార్కులకు ఇస్తారు. పాఠ్య పుస్తకంలోని గ్రామర్, ఒకాబ్లరీ నుంచి ప్రశ్నలు ఇస్తారు. ప్రతి పాఠ్యాంశం వెనుక ఉన్న గ్రామర్, ఒకాబ్లరీ చదవడం ద్వారా 40 మార్కులు సాధించే వీలుంది. సెక్షన్-సిలో 33–35 వరకు ఇచ్చే ప్రశ్నలతో విద్యార్థుల్లోని క్రియేటివ్ స్కిల్స్‌ను పరీక్షిస్తారు. లెటర్ రైటింగ్, కాన్వర్సేషన్, డైరీ ఎంట్రీ, ఎడిటర్ లెటర్, బయోగ్రాఫికల్ స్కెచ్, ఇచ్చిన గ్రాఫ్ లేదా చార్ట్‌కి పేరాగ్రాఫ్ రాయడం చేయాలి. వీటిపై పట్టు సాధిస్తే 30 మార్కులు సాధించే వీలుంది.

– రాయి వెంకటేశ్వరరావు, ఎస్ఏ(ఇంగ్లిష్), జెడ్పీహెచ్ఎస్, భీమనపల్లి, ఉప్పలగుప్తం మండలం

ఉత్తీర్ణతలో రాజసం



హిందీలో ఉత్తీర్ణతకు 20 మార్కులే ఉండటంతో భాషపై కొంత అవగాహన ఉంటే పాస్ కావొచ్చు. చదవడం, రాయడం, బాగా సాధన చేయాలి. రోజూ అరగంట హిందీకి కేటాయిస్తే 80 శాతం మార్కులు సాధించవచ్చు. గ్రామర్ ఉన్న 1–12 ప్రశ్నలు (థింకింగ్ స్కిల్స్) పాఠానికి మినిమమ్ ఐదు ప్రాక్టీస్ చేయాలి. రోమన్-2లో పద్యం నుంచి ఒకటి, గద్యం నుంచి మూడు పాసేజీలు ఇస్తారు. అవగాహన చేసుకుని ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుంది. రోమన్-3లో పద్యం నుంచి కవి పరిచయం, గద్యం నుంచి రచయిత పరిచయం రాయాలి. రోమన్-4లో ఎనిమిది షార్ట్ ఆన్సర్ ప్రశ్నలుంటాయి. రోమన్-5 నుంచి చాయిస్ ఇస్తారు. పద్యాల నుంచి రెండు ఇస్తే ఒకటి, గద్యం నుంచి రెండు ఇస్తే ఒకటి రాయాలి. రోమన్-6లో చాయిస్ ఉంటుంది.

– ఆర్.ప్రతాప్‌రెడ్డి, ఎస్ఏ(హిందీ),జెడ్పీహెచ్ఎస్, కాతేరు, రాజమహేంద్రవరం రూరల్ మండలం

సాధన చేస్తే 'లెక్క' తప్పదు



గణితం సాధన చేయాల్సిందే. 1,2,4 మార్కుల ప్రశ్నలకు చాయిస్ లేదు. 8 మార్కుల ప్రశ్నలకు మాత్రమే చాయిస్ ఉంటుంది. ఒక మార్కు ప్రశ్నలపై దృష్టి సారిస్తే ఏ,బీ గ్రేడ్ విద్యార్థులు 95కు పైగా మార్కులు సాధిస్తారు. సీ,డీ గ్రేడ్ విద్యార్థులు గ్రాఫ్‌లు, నిర్మాణాలు, పటాలపై దృష్టి సారిస్తే కనీసం 15 మార్కులు సాధిస్తారు. సమితులు, సంభావిత, సాంఖ్యకశాస్త్రం, త్రికోణమితి, వాస్తవ సంఖ్యలు శ్రద్ధగా చదివితే సీ,డీ గ్రేడ్ విద్యార్థులు ఉత్తీర్ణత పొందుతారు. ప్రశ్నపత్రం మొత్తం 33 ప్రశ్నలుంటాయి. సూత్రాలపై పట్టు సాధిస్తే గణితమంత సులువైన సబ్జెక్టు మరోటి ఉండదు.

– పతివాడ రవిశంకర్, ఎస్ఏ(గణితం), జెడ్పీహెచ్ఎస్, కొమరిగిరి, యు.కొత్తపల్లి మండలం

విశ్లేషణాత్మకంగా రాయాలి



తెలుగులో రామాయణంపై అవగాహన కలిగి ఉండాలి. సంఘటనలను క్రమంలో అమర్చ గలిగి ఉండాలి. కంఠస్థం చేయకుండా చదివి ఆలోచించడం, సృజనాత్మకతల వల్ల మంచి మార్కులు పొందవచ్చు. పాఠ్యాంశంలోని స్టార్ గుర్తున్న పద్యాలను ఎక్కువసార్లు రాసి సాధన చేయాలి. చక్కని చేతిరాత, వ్యాకరణంపై పట్టు సాధించాలి. లేఖా ప్రక్రియ సాధన చేస్తే సులభంగా మార్కులు సంపాదించవచ్చు. సమాసాలు, సంధులు, అలంకారాలు, వాక్యాల్లో రకాలపై పట్టు సాధించాలి. అవగాహన-ప్రతిస్పందనలో 32, భాషాంశాల్లో 32, వ్యక్తీకరణ, సృజనాత్మకతకు 36 మార్కులు ఉంటాయి.

– బీఎస్ సునీతాలక్ష్మి, ఎస్ఏ(తెలుగు), జెడ్పీహెచ్ఎస్, ద్రాక్షారామం

మ్యాపులతో మంచి గ్రేడింగ్



'సోషల్‌లో పట్టికలు, గ్రాఫ్‌లు, మ్యాప్ పాయింటింగ్, సమాచార విశ్లేషణ సాధన చేయాలి. 1–12 ప్రశ్నల వరకు ఒక్క మాటలో సమాధానం రాసే ప్రశ్నలున్నాయి. సబ్జెక్టుపై పట్టును సాధిస్తే వీటిని సులువుగా ఆన్సర్ చేయవచ్చు 13 నుంచి 20 వరకు రెండు మార్కుల ప్రశ్నలు, 21–28 వరకు నాలుగు మార్కుల ప్రశ్నలుంటాయి. 29–33 వరకు ఎనిమిది మార్కుల ప్రశ్నలుంటాయి. 29–32 వరకు ఇంటర్నల్ చాయిస్ ఉంది. మ్యాప్ పాయింటింగ్‌లో పాఠ్యాంశం చివర ఉన్న ప్రశ్నలను యథాతథంగా ఇవ్వకుండా విద్యా ప్రమాణాలను పరీక్షించేలా ఇస్తారు.

– గరగ సీతాదేవి, ఎస్ఏ(సోషల్), జెడ్పీహెచ్ఎస్, రాయవరం

భౌతిక శాస్త్రం భయానకం కాదు



'భౌతిక, రసాయన శాస్త్రం కలిపి 50 మార్కులకు ప్రశ్నపత్రం ఉంటుంది. భౌతికశాస్త్రంలో కాంతి, విద్యుత్ యూనిట్లు, సూత్రాల ఉత్పాదన, గణన, నిత్యజీవిత వినియోగం, భేదాలపై దృష్టి పెట్టాలి. రసాయన శాస్త్రంలో కర్బన సమ్మేళనాలు, సమీకరణాలు, పరమాణు నిర్మాణం, లోహ సంగ్రహణ శాస్త్రం, మూలకాల వర్గీకరణ, ఆమ్లాలు, క్షారాలు యూనిట్లపై పట్టు సాధించాలి. శాస్త్రవేత్తల విశేషాలను గుర్తుంచుకోవాలి. ప్రయోగాలు, డయాగ్రమ్స్‌పై దృష్టి సారించాలి.

– డి.ప్రియదర్శిని, ఎస్ఏ(పీఎస్), జెడ్పీహెచ్ఎస్, పెద్దాపురప్పాడు, కరప మండలం

జీవశాస్త్రాన్ని ఇష్టంగా చదవాలి



ఈ ఏడాది పీఎస్, బయాలజీ ఒకే పేపరు ఉంటుంది. పార్ట్-ఎ పీఎస్ 50, పార్ట్-బి బయాలజీ 50 మార్కులకు ఉంటుంది. 17 నుంచి 33వ ప్రశ్న వరకు బయాలజీ ప్రశ్నలుంటాయి. ప్రయోగాలు, భేదాలు, చిత్రపటాలు, టేబుల్స్‌పై అవగాహన ఉండాలి. చిత్రపటాలు, ప్రయోగశాల కృత్యాలకు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. భాగాలు గుర్తించేటప్పుడు ఒకటికి రెండు సార్లు ఆలోచించాలి. ఏదైనా ఒక విషయాన్ని విశ్లేషణ చేసేలా, రెండు విషయాలను పోలుస్తూ భేదాలను రాయమంటూ ఒక ప్రశ్న కచ్చితంగా వస్తుంది. పాఠ్యాంశంపై, శాస్త్రవేత్తల పరిశోధనలపై పట్టు సాధించేలా అభ్యసనం చేయాలి. సమాధానాలు పాయింట్ల రూపంలో రాస్తే మంచిది.

– మేకా రామలక్ష్మి, ఎస్ఏ(బయాలజీ), శ్రీగౌతమి మున్సిపల్ హైస్కూల్, మండపేట

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి
శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయము, ఉపమాక, అనకాపల్లి జిల్లా
టెండరు ప్రకటన
... ఒక సంవత్సరము వరకు పొందుటకు టెండర్ మరియు బహిరంగ వేలం ... రూ.590/-లు (500/- + GST 18%) డిమాండ్ డ్రాఫ్ట్ ... తేది. 28.02.2023 ... E.M.D ... రూ.25,000/- ... సెం. 7901392818, 8074371745.
ROC No.PR4/13951/Adv.No.405/PRO/2023 /Dt. 24.02.2023
కార్యనిర్వహణాధికారి

పురపాలక సంఘ కార్యాలయం, రామచంద్రపురం
ఆర్.ఓ.సి.నెం.2350/2014-ఏ2, తేది : 24-02-2023
బహిరంగ వేలం నోటీసు
రామచంద్రపురం పురపాలక సంఘం పరిధిలో కొబ్బరి, మామిడి, పనస, చింత, ఆశిరి. మొత్తము 190 చెట్ల ఫలసాయం అనుభవించే హక్కు 1 సంవత్సరముల కాలమునకు మరియు 32 నెంబర్ల మున్సిపల్ షాపులు 3 సంగములు కాలమునకు నెలసరి అద్దె పద్ధతిపై ది.03-03-2023 వ తేది ఉదయం గం॥ 11.00 లకు బహిరంగ వేలం వేయబడును. కావున వేలములో పాల్గొనే వ్యక్తులు ఆఫీసు పని వేళలలో మున్సిపల్ రెవెన్యూ సెక్షన్ నుండి తెలుసుకొనవచ్చును.
కమిషనరు, రామచంద్రపురం పురపాలక సంఘం

జార్జిపేట మహాలక్ష్మి అమ్మవారికి భారీ సారె



శ్రీ మహాలక్ష్మి అమ్మవారు



సారెను సమర్పించేందుకు వచ్చిన గ్రామ ఆడపడుచులు

తాళ్లరేవు: జార్జిపేట గ్రామదేవత శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి సుమారు రెండు వేలమందికిపైగా గ్రామ ఆడపడుచులు సారెను సమర్పించారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయ ప్రతిష్ఠా మహోత్సవం శుక్రవారం కన్నుల పండువగా జరిగింది. వేద పండితులు వాడపల్లి గోపాలచార్యులు నేతృత్వంలో విశేష పూజలు నిర్వహించారు. ఉదయం 7.51 గంటలకు అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ, ఆలయ శిఖర ప్రతిష్ఠ వైభవంగా జరిగాయి. వివిధ ప్రాంతాలలో స్థిరపడిన గ్రామ ఆడపడుచులు అమ్మవారి ప్రతిష్ఠా మహోత్సవాలకు పెద్ద ఎత్తున తరలివచ్చి పసుపు, కుంకుమ, చీరెలు, చలివిడి, పానకం, అరటిపండ్లు తదితర వస్తువులతో కూడిన సారెను సమర్పించారు. స్థానిక దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయం నుంచి ఊరేగింపుగా వచ్చి సారెను సమర్పించి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. జార్జిపేట గ్రామం నుంచే కాక పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో గ్రామంలో సందడి నెలకొంది.

బియ్యం లోడు లారీ అపహరణ

యానాం: కేరళ రాష్ట్రానికి రూ.15లక్షల విలువ చేసే ఉప్పుడు బియ్యం లోడుతో యానాం నుంచి వెళ్లిన లారీని అపహరణ నిందితులను పోలీసులు పట్టుకున్నారు. పీసీఆర్‌సెల్ ఎస్సై కట్టా సుబ్బరాజు నేతృత్వంలోని యానాం పోలీస్ క్రైమ్‌టీమ్ సిబ్బంది గణేష్, జాంటీ, దుర్గారావు చాకచక్యంగా కేసు ఛేదించారు. నిందితులైన లారీ డ్రైవర్ బాబు, రాజకలైలను శుక్రవారం అరెస్ట్ చేసి యానాం సబ్ కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించారని ఎస్సై శేరు నూకరాజు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అడివిపాలెం గ్రామంలోని గాయత్రి రైస్‌మిల్లు నుంచి ఈ నెల 2వ తేదీన 28టన్నుల ఉప్పుడు బియ్యం లోడుతో కేరళ రాష్ట్రానికి లారీ బయలుదేరింది. 6వ తేదీకి కేరళ చేరుకోవాల్సి ఉన్నప్పటికి చేరుకోకపోవడంతో సంబంధిత రైస్‌మిల్లు యజమాని చౌదరి యానాం పోలీసులకు ఈ నెల 15న ఫిర్యాదు చేశారు. పోలీసులు ఆ ప్రాంతానికి వెళ్లి గాలించగా ఖాళీ లారీ తమిళనాడులోని కోయంబత్తూరు వద్ద ఉన్నట్లు కనుగొన్నారు. దానిని స్వాధీనం చేసుకుని, నిందితులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు.


ఇంతకూ చనిపోయింది ఎవరు?

- గడ్డివామిలో కాలిన మృతదేహం
- హత్య చేసి, కాల్చినట్లుగా అనుమానాలు
- మాచవరం-పసలపూడి గ్రామాల మధ్య ఘటన
- వివరాలు సేకరించే పనిలో పోలీసులు

రాయవరం: పచ్చని పంట పొలాల మధ్య..ప్రశాంతంగా ఉండే వాతావరణంలో..గడ్డివామిలో కాలిన స్థితిలో కన్పించిన మృతదేహం కలకలం రేపింది. రాయవరం మండలం మాచవరం-పసలపూడి ప్రధాన గ్రామాల మధ్య శుక్రవారం ఈ ఘటన చోటు చేసుకుంది.

వెలుగు చూసిందిలా..

మాచవరం-పసలపూడి గ్రామాల మధ్య మండపేట-కాకినాడ ప్రధాన రహదారిని ఆనుకుని పంట పొలం ఉంది. పంటపొలాన్ని ఆనుకుని ఉన్న దిమ్మపై పాడుబడిన మోటార్ షెడ్ ఉంది. ఈ షెడ్‌ను ఆనుకుని ఉన్న చిన్న గడ్డివాములో పూర్తిగా కాలిన స్థితిలో ఉన్న మృతదేహం కౌలు రైతు కురుపూడి గోవిందు కంటబడింది. పొలం యజమాని ద్వారా సమాచారం అందుకున్న ఎస్సై పీవీవీఎస్ఎన్ సురేష్ సిబ్బందితో వచ్చి పరిశీలించి, విషయాన్ని మండపేట రూరల్ సీఐ శివగణేష్‌కు తెలిపారు. డీఎస్పీ డి.బాలచంద్రారెడ్డి, సీఐ శివగణేష్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు.



ఘటనా స్థలి వద్ద ఉన్న పాదరక్షలు



ఘటనా స్థలిని పరిశీలిస్తున్న డీఎస్పీ బాలచంద్రారెడ్డి, సీఐ శివగణేష్

మృతదేహమెవరిది?

అక్కడ లభించిన చేతికి వేసుకునే గాజుల ముక్కలు, మహిళలు వేసుకునే పాదరక్షల ఆధారంగా మహిళ మృతదేహంగానే భావిస్తున్నారు. ఎక్కడ నుంచైనా మహిళను తీసుకుని వచ్చి ఇక్కడ హత్య చేసి, గడ్డివాములో మృతదేహాన్ని కాల్చారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వార్త ఆనోటా ఈనోటా తెలియగానే స్థానికులు పెద్ద ఎత్తున ఘటనా స్థలికి చేరుకున్నారు.

డాగ్ స్క్వాడ్, క్లూస్‌టీమ్ ఆధారాల సేకరణ

క్లూస్‌టీమ్ ఎస్సై ఎస్.ప్రశాంతి ఆధ్వర్యంలో సిబ్బంది అక్కడ ఉన్న ఆధారాలను సేకరించారు. పోలీసు జాగిలం ఘటనా స్థలిని దగ్గరలో ఉన్న మరో పంట దిమ్మ వరకు వెళ్లి తిరిగి వెనక్కు వచ్చింది. పోలీసులు ప్రధానంగా మిస్సింగ్ కేసులపై దృష్టి సారించారు. మృతదేహాన్ని మండపేట ప్రభుత్వ ఆస్పత్రికి పోస్టుమార్టం కోసం తరలించారు.

చోరీల్లో అతని స్టయిలే వేరు!

- దొరికిన సొత్తులో కొంతే దోచుకుంటాడు
- పట్టపగలు దొంగతనాల్లో సిద్ధహస్తుడు
- మూడు కేసుల్లో రూ.6.75 లక్షల సొత్తు స్వాధీనం



వివరాలను వెల్లడిస్తున్న డీఎస్పీ మాధవరెడ్డి, సీఐ కొండలరావు, ఎస్సై హరీష్‌కుమార్

అమలాపురం టౌన్: అందరి దొంగల్లా కాకుండా అతని చోరీ విధానంలో కొన్ని ప్రత్యేకతలను పోలీసులు గుర్తించారు. అమలాపురంలోని మూడు ఇళ్లలో పట్టపగలే చోరీలు చేసి పోలీసులకు పట్టుబడ్డ కాకినాడ ఇంద్రపాలేనికి చెందిన తంగెళ్ల సోమేష్ శ్రీకాంత్‌ను విచారిస్తున్నప్పుడు అతని చోరీల టెక్నిక్ పోలీసులకు తెలిసింది. నిందితుడిని కోర్టులో హాజరు పరిచారు. రూ.6.75 లక్షల సొత్తును స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం పట్టణ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డీఎస్పీ వై.మాధవరెడ్డి, పట్టణ సీఐ ఎస్‌సీహెచ్ కొండలరావు, పట్టణ ఎస్సై జి.హరీష్‌కుమార్ అతని చోరీల చిట్టాను వివరించారు.

బీఎస్సీ చదివి ఉద్యోగం చేస్తూ...

శ్రీకాంత్ బీఎస్సీ చదివాడు. మెడికల్ రిప్రజెంటేటివ్ ఉద్యోగం చేస్తూనే చోరీలకు అనువైన ఇళ్లను ఎంచుకునేవాడు. ఈ చోరీల్లో దొరికిన బంగారు నగల్లో కొన్నింటినే దొంగిలించి బీరువా తలుపులు యథావిధిగా వేసేవాడు. ఆ ఇళ్ల యాజమానులు వచ్చి చూసుకుంటే పోయిన సొత్తు ఇంట్లో ఎవరో తెలుసున్న వారే చోరీ చేశారన్న అనుమానం కలిగించేలా జాగ్రత్తలు తీసుకొనేవాడు. అమలాపురంలో చేసిన మూడు చోరీల్లో శ్రీకాంత్ కాజేసిన రూ.6.05 లక్షల విలువైన 116.470 గ్రాముల బంగారు నగలు, రూ.70 వేల నగదును అతని నుంచి పోలీసులు రికవరీ చేశారు. చెడు వ్యసనాలకు అలవాటు పడ్డ శ్రీకాంత్ తన ఉద్యోగాన్ని తన చోరీలకు అనువుగా ఉపయోగించుకున్నాడు. కాకినాడ టూ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో ఇతనిపై నాలుగు చోరీ కేసులు ఉన్నాయి. ఈ చోరీలు కూడా పట్టపగలే చేశాడు. ఈ నాలుగు కేసుల్లోనూ నాలుగుసార్లు జైళ్లకు వెళ్లి శిక్షలు అనుభవించాడు.

ఎస్పీ అభినందన

ఈ చోరీ కేసులను త్వరితగతిన ఛేదించిన పట్టణ ఎస్సై హరీష్‌కుమార్, సీసీఎస్ ఏఎస్ఐ అయితాబత్తుల బాలకృష్ణ, కానిస్టేబుళ్లు గుబ్బల సాయి, లంకాడి శ్రీను, రేవు ప్రసాద్, అరిగెల శుభాకర్, బొక్కా ప్రసాద్, క్లూస్ టీమ్ ఎస్ఐ ఐ.ప్రవీణ్, హెచ్‌సీ శ్రీనును జిల్లా ఎస్పీ సీహెచ్ సుధీర్‌కుమార్‌రెడ్డి, డీఎస్పీ మాధవరెడ్డి, సీఐ కొండలరావు అభినందించారు.

ఆంధ్రప్రదేశ్ మహేశ్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్
(మల్టీ-స్టేట్ షెడ్యూల్డ్ బ్యాంక్)
ప్రధాన కార్యాలయం: డోర్ నెం. 8-2-680/1&2, రోడ్ నెం.12, బంజారాహిల్స్, హైదరాబాద్-500 034. ఫోన్: 23437103,105, 106 & 114,23431824 & 1825
www.apmaheshbank.com ఈ-మెయిల్: info@apmaheshbank.com
బ్రాంచ్: M.No. 8-24-121, ... కాంప్లెక్స్, ... రాజమండ్రి - 533101
స్థిరాస్తుల అమ్మకం కోసం వేలం ప్రకటన
[illegible]
తేది: 24-02-2023 ప్రదేశం: రాజమండ్రి

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
SHRIRAM Finance
స్వాధీనతా ప్రకటన
నమోదిత కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
కార్యాలయ చిరునామా : డి.నం. 22B-13-8, 2వ అంతస్తు, వెంకటరామ పవర్ ...
[illegible]
ప్రదేశం : అమలాపురం, తేది : 20.02.2023

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

FLAT FOR SALE
■ రాజమండ్రి, బుచ్చయ్య నగర్, సప్తగిరి వాటర్ ప్లాంట్ ఎదురుగా ఇంజనీర్స్ కాలనీలో 1630 Sft గల 3BHK, E/F ఫ్లాట్ అమ్మకమునకు కలదు. Cont: 70132 09141 [R-4602]
■ RJY లాలాచెరువు క్వారీ మార్కెట్ రోడ్, గాంధీపురం-4 ఆస్కూల్ దగ్గర 4th ఫ్లోర్‌లో పెంట్ హౌస్‌తో కలిపి 2500 Sft గల,E/F ప్రీమియం లగ్జరీ ఫ్లాట్ రూ.1.5 కోట్లు. Cont: ✆ : 90599 22032, 83093 08633. [R-4603]
■ 2BHK Deluxe Flats Near 4th Bridge, Kanthamuru, RJY, With all Amenities. 100% Vastu, Loan Available Ph : 9390116370, 8686670009 [HA-936]
■ RJY కొంతమూరు VVK నగర్‌లో 120 గజాల W/F ఇండివిడ్యువల్ హౌస్, ఆఫీషియల్ కాలనీలో N/F 3 బెడ్ రూమ్ ఫ్లాట్స్ 1800 Sft అమ్మకం. రెడీ టు ఆక్యుపై. ఈస్ట్ వెస్ట్ ఫ్లాట్స్ 1800 Sft మెయిన్‌రోడ్ దగ్గరగా నూతనంగా నిర్మించబడుచున్నవి. ఫోన్: 99891 54984, 99667 59777 [V-1737]

HOUSE FOR SALE
■ NEW INDIVIDUAL HOUSE 2BHK East Face, for Sale 168 Sq. yads, 1300 Sft 40 ft Road, GUDA Approved Layout, New D-Mart, Kontamuru. Ph: 9550734686, 9989996096. [C-789375]

PLOT FOR SALE
■ రాజమండ్రిలో లాలాచెరువు క్వారీరోడ్డు మార్గంలో రోడ్డు ఫేసింగ్ ఉత్తర ఫేసింగ్ 127 గజాలు కమర్షియల్ బిట్ అమ్మకంనకు కలదు. ✆ : 84999 87365 / 94926 46868 [R-5656]
■ కాకినాడ, వాకలపూడి జిల్లా పరిషత్ స్కూల్ ఎదురు రోడ్డులో దక్షిణం 155 అ॥లు, పడమర 63 అ॥లు రెండు రోడ్లు కార్నర్ స్థలం 1050 చ॥గ॥లు అమ్మకం. Cont : P.A. స్వామి, సెల్ : 98481 07949 [R-209]

TO-LET
■ శిల్లంపూడి నుండి 5 కి.మీ. దూరంలో రైసు మిల్లులకు మరియు ఇతర గొడౌన్లకు అనుకూలం. 4227 Sft. & 40 KV Power మరియు అగ్నిర్తి ప్యాక్టరీ గలది లీజు / అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ ✆ : 88853 56004 [R-438]

SERVICES
■ We Release your pledged gold బంగారం బ్యాంకుల్లో ప్రైవేట్ సంస్థల్లో తనఖాలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువుతో, తనఖా ఇవ్వబడును. ✆ : 73966 71666 [R-5668]

BUSINESS OFFER
■ పెట్టుబడి మీరే పెట్టుకొని ఇంట్లో ఉంటూ కొవ్వొత్తులు, ఫ్లోర్ తుడిచే మాప్స్, పెన్సిల్స్, పేపర్ ప్లేట్స్ తయారు చేసి మాకు ఇవ్వండి వీక్లీ పేమెంట్, ఫోన్ : 94919 96566. [H-793571]

GOLD FINANCE
■ బంగారం బ్యాంకులలో కొనబడును. ముత్తూట్ మనప్పురం ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో ఈ రోజు రేట్ ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్. ✆ 88024 89999 [B-6047]
■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-786685]

Wanted
■ రాజమండ్రి రెడీమేడ్ గార్మెంట్స్ షాపులో పనిచేయుటకు సేల్స్ స్టాఫ్ కావలెను. సంప్ర॥ 90523 81026 [R-5621]
■ HDFC Bank (SVS Associates) రాజమండ్రి పరిధిలో పనిచేయుటకు అనుభవజ్ఞులైన Telecallers and Field Executives కావలెను. Qly: Inter ఆపైన, జీతం - 10 వేలు + Incentives Contact : ✆ : 90594 97525 [R-4604]
■ జాబ్స్ : సెక్యూరిటీ గార్డులు, డ్యూటీ : 8 గంటలు. Salary : 10,000/- + PF + ESI కలదు. సంప్ర ✆ 88977 16399, 90005 61353 [B-903]
■ విజయవాడ గుంటూరులోని శ్రీమంతుల ఇండ్లలో పేషంట్స్‌ను చూసుకొనుటకు ఆడ, మగ స్టాఫ్ కావలెను. జీ: 15,000/- 25,000/- ఫ్రీ ఫుడ్ + రూమ్. సం॥ 6309095202, 7337313353 [G-781875]
■ కాకినాడ, ఉప్పాడ పరిసర ప్రాంతంలో పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్ అర్జెంటుగా కావలెను. మంచిజీతం. సంప్ర॥ 9100450245, 7386285004 [G-781777]
■ ప్రముఖ బ్యాంక్‌లో జనరల్ షిఫ్ట్ పనిచేయుటకు Male సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 26 Days, ప్రదేశం:రాజమండ్రి, ధవళేశ్వరం, జగ్గంపేట, పెద్దాపురం. సామర్లకోట ✆ 91826 46763 [B-922]
■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారాని 83500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 9573633520, 9059633520 [M-1190579]
■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనియేయుటకు లేడీవార్డెన్స్, లేడీ సూపర్ వైజర్స్, నర్సులు, కాంపౌండర్స్, ఆయాలు, భార్యాభర్తలు, వాచ్‌మెన్ కావలెను. Ph: 9391036931, 9246585901 [HA-9790]
■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-781909]
■ గల్ఫ్ అర్జెంట్ రిక్రూట్‌మెంట్, సౌది, ఖతర్, బెహరన్, మస్కట్, దుబాయ్‌లలో పనిచేయుటకు L/H డ్రైవర్స్ హెల్పర్స్, పాస్‌పోర్ట్ తప్పనిసరి LIC: B-0473/MUM/Part/1000+/5/8502/2009 ✆ : 94945 60315 [R-436]
■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్ బాయ్స్ నర్సులు, వంటవారు, Rmp Dr. Q-5th-డిగ్రీ, 10-30 వేల జీతం, ఫోన్+రూం ఫ్రీ, Hyd. ఫోన్ : 7995985999 [HA-1030]
■ రాజమండ్రి, వంగిడి, రావులపాలెంలో, సెక్యూరిటి గార్డ్స్ & సూపర్వైజర్స్ హాస్పటల్ లో ANM, GNM, నర్సులు, ఆయాలు, వార్డ్ బాయ్స్ కావలెను. అర్హత బట్టి జీతము ఇవ్వబడును. డ్యూటీ టైమ్స్ 8 గం॥ - 12గం॥ ESI, PF కలవు. Bhadra Security Services Contact ✆ : 99895 33766, 94914 44401 [R-5623]
■ ఎలైట్ సెక్యూరిటీ ఫోర్స్‌నందు పనిచేయుటకు బ్రాంచ్ మేనేజర్, ఆపరేషన్ మేనేజర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్ మరియు సెక్యూరిటీ సూపర్‌వైజర్, గార్డ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం మరియు PF & ESI కలదు. ✆ : 94937 85599, 92480 34803, info@elitesecurityforces.in [R-437]
■ స్మార్ట్ ఎమర్జెన్సీ హాస్పటల్‌లో పనిచేయుటకు ఫిజియోథెరపిస్ట్, నర్సింగ్, (GNM / BSC) ఫార్మాసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్స్, (MLT, DMLT, BSC) రిసెప్షనిస్టులు (డిగ్రీ), ఆయాలు, వార్డ్‌బాయ్స్, సెక్యూరిటీ గార్డ్స్, (Male / Female) కావలెను. శీలం నూకరాజు కాంప్లెక్స్ రోడ్, HP పెట్రోలు బంకు ప్రక్కన, షల్టాన్ హోటల్ దగ్గర, RJY. ✆ : 76750 68898 9441163237 [R-5593]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.